ప్రజాశక్తి

ఆదివారం 5 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

జెండా ఊపి 5కె వాకథాన్‌ను ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్య శాఖముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, చిత్రంలో ఏవోఐ రీజనల్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి తదితరులు

ఎవరికివారే యమునా తీరే...!

- వైసిపిలో గ్రూపు విభేదాలు
- బందరులో పార్టీ కార్యాలయానికి కాంట్రాక్టర్ శంకుస్థాపన
- ప్రజాప్రతినిధులు దూరం
- వివాదంగా మారిన భూ కేటాయింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రచారంపై ఇటీవల కాలంలో జోరు పెంచిన వైసిపి ప్రజాప్రతినిధుల్లో సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోంది. కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో వైసిపి కార్యాలయ భవన నిర్మాణానికి శనివారం జరిగిన శంకుస్థాపనలో ఇది మరింతగా బహిర్గతమైంది. మచిలీపట్నంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల మధ్య. సమన్వయ లేకపోవడంతో చివరికి ఓ కాంట్రాక్టర్ వైసిపి కార్యాలయానికి శంకుస్థాపన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజాప్రతినిధుల మధ్య విభేదాల నేపథ్యంలోనే వైసిపి కార్యాలయ భవనానికి శంకుస్థాపన బాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించారనే చర్చ జరుగుతోంది. మచిలీపట్నంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో రెండెకరాలు స్థలాన్ని కేటాయించడం కూడా వివాదంగా మారింది.

వైసిపి కార్యాలయానికి కేటాయించిన రెండెకరాల స్థలం పక్కనే మరో రెండెకరాల స్థలాన్ని భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆడిటోరియ నిర్మాణానికి కేటాయించాలని ఎంపి బాలశౌరి బందరు నగర పాలక సంస్థ కౌన్సిల్‌కు ప్రతిపాదన పంపారు. అయితే ఈ ప్రతిపాదన పంపి ఆరు నెలలైనా కౌన్సిల్ సమావేశ అజెండాలోకి చేరలేదు. ఎంపి బాలశౌరి, బందరు ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య చోటుచేసుకున్న ఆధిపత్య పోరు కారణంగానే పట్టాభి ఆడిటోరియానికి స్థలం కేటాయింపు సందిగ్ధంలో పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాదిలో కూడా మచిలీపట్నంలో ముస్లీమ్ శ్మశాన వాటికను పరిశీలించేందుకు వెళ్లిన ఎంపి బాలశౌరిని ఎంఎల్‌ఎ అనుచరులతో తీవ్ర అవమానం ఎదురైంది. గోబ్యాక్ ఎంపి...అంటూ నినాదాలు చేసి శ్మశాన వాటికను

(మిగతా 6లో)

కేన్సర్ నిర్ధారణ, నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కేన్సర్ వ్యాధి నిర్ధారణ, నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రపంచ కేన్సర్ డేని పురస్కరించుకొని శనివారం విజయవాడలో జరిగిన 5కె వాకథాన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ జంక్ ఫుడ్స్ తినడం మానుకోవాలన్నారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, కూరగాయాలు, ఆకుకూరలను తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కేన్సర్‌కు ఉచిత వైద్య సహాయం అందిస్తోందన్నారు. అమెరికన్ అంకాలజీ వైద్యులు కేన్సర్ నివారణకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలను సాధించవచ్చన్నారు. నగర మేయర్

(మిగతా 6లో)

దుర్గగుడి ఇఒ బదిలీకి రంగం సిద్ధం ?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనకదుర్గ దేవస్థానం కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ బదిలీకి రంగం సిద్ధమైనట్లు తెలిసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆమెను సింహాచలం దేవస్థానం ఇఒగా పంపే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈనేపథ్యంలోనే ఆమె ఐదు రోజులపాటు సెలవుపై వెళ్లినట్లు చర్చ జరుగుతోంది. ఇఒ భ్రమరాంబ గత కొంతకాలంగా విధుల నిర్వహణలో కాస్తంత ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది. ఒక పక్క దేవాదాయ శాఖ మంత్రి మాట కాదనలేక, మరోపక్క స్థానిక ఎంఎల్‌ఎ తీరుతో విధులు నిర్వహించలేక బదిలీకి ప్రయత్నాలు కూడా చేసుకుంటున్నట్లు తెలిసింది.

పోస్టర్ ఆవిష్కరణలో విజయ్‌ప్రకాష్, పి.కృష్ణ, ఎన్.నాగేశ్వరరావు, నోహిత్ కృష్ణ

వార్త 6లో

6 నుంచి యూత్ ఫెస్ట్

14 వరకు క్రీడా, సాంస్కృతిక కారక్రమాలు

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం

పెనుగంచిప్రోలు, ఎన్‌టిఆర్ జిల్లా, ఆం.ప్ర. ఫోన్ : 08678-283204

శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం మరియు పెద్ద తిరునాళ్ళు ఆహ్వానం

పెద్ద తిరునాళ్ళు : ది.5-2-2023 ఆదివారం నుండి ది.9-2-2023 గురువారం వరకు

ది.05-02-2023 ఆదివారం ఉదయం 6.04 గం.లకు అఖండ జ్యోతి స్థాపన - హోమగుండ ప్రజ్వలన మరియు తిరుముడి సమర్పణ (శివాలయంలో తిరుముడి ఆరంభం)

ఉదయం 10.00 గం.లనుండి దీక్షా స్వాములకు అన్నదానం

రాత్రి గం. 8-42 ని॥లకు మఖా నక్షత్రయుక్త కన్యాలగ్న పుష్కరాంశమునందు

శ్రీ గోపయ్య శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

ది.06-02-2023 సోమవారం మధ్యాహ్నం గం.2-32 ని॥లకు జలబిందెల మహోత్సవము.

ది.07-02-2023 మంగళవారం ఉదయం గం.11-00 ని॥లకు ఉదయ పొంగళ్ళు నివేదన మరియు అంకసేవ

ది.08-02-2023 బుధవారం రాత్రి గం.10-16 ని॥లకు దీవెన బండారు

ది.09-02-2023 గురువారం ఉదయం గం.10-01 ని॥లకు పూర్ణాహుతి (పెద్ద తిరునాళ్ళు ముగింపు)

ఇంజం చెన్నకేశవరావు చైర్మన్, మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

కావున భక్తులు శ్రీ అమ్మవారి కళ్యాణ మహోత్సవం, పెద్దతిరునాళ్లలో పాల్గొని తిలకించి శ్రీ స్వామివారు, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

జి.వి.డి.ఎన్.లీలాకుమార్ కార్యనిర్వహణాధికారి

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని ఉక్కుకళా వేదిక నందు శుక్రవారం రాత్రి జరిగిన 66వ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమ్మడి 12 జిల్లాలు నుంచి వచ్చిన 500 మంది వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఎక్కడ తీసిపోని విధంగా చక్కని ఏర్పాట్లు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ అయినా ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లకల్లు వారిని అభినందించారు. ఇంత చక్కని ఆర్గనైజింగ్ చేసిన కమిటీ వారికి రాంకో సిమెంట్స్ వారితో మాట్లాడి 1,25,000 చెక్కును అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా స్కూల్స్ గేమ్ సెక్రెటరీ ఆర్ శ్రీధర్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ గంటా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల వెంకటేశ్వరరావు విజేతల వివరాలను తెలిపారు. ఆర్గనైజేషన్ కమిటీ, అఫీషియల్స్, ఉపాధ్యాయులు తదితరులు అందరు కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, మండల పార్టీ అధ్యక్షులు చిలుకూరు శ్రీనివాస్, నాయకులు ఫిరోజ్ ఖాన్, పూసల పుల్లారావు, పి డి లు గురునాథం, సరోజ, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసరావు, బాబురావు, సుధానంద్,.ఎస్ వి సాగర్, రవికుమార్, లక్ష్మీ కుమారి, దినేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో ఇళ్ళ నిర్మాణం చేయకుండా ఏళ్ళ తరబడి నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీ రావు అన్నారు. 2003లో స్థానిక శివసాయిక్షేత్రం సమీపంలో 715 మంది లబ్ధిదారులకు అప్పటి ప్రభుత్వం ఎన్టీఆర్ కాలనీ పేరుతో నివేశన స్థలాలు మంజూరు చేసింది. ఆ సమయంలో లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మాణం లో భాగంగా ఫౌండేషన్ వేశారు. అయితే ప్రభుత్వం ఆ కాలనీలో రోడ్లు, కరెంట్, నీటి వసతి లాంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. దీంతో లబ్ధిదారులకు భారమై ఇళ్ళ నిర్మాణాలు నిలిపివేశారు. ఇప్పటికి 20 ఏళ్ళుగా పడావుగా ఉంది. ఆ కాలనీలో స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీ రావు శనివారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు తో కలిసి నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ కాలనీని సందర్శించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ కాలనీ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో వలె ఎన్టీఆర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు స్టేట్ కమిటీ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో రవీంద్ర రావు, తహశీల్దార్ వి రాజకుమారి, ఎంపిడిఓ కె బాల శంకరరావు, హౌసింగ్ డీఈ వీరభద్రయ్య, ఏఈ ఆకుల నరసింహారావు, సర్పంచ్ వేల్పుల సునీత పాల్గొన్నారు.

ఉగాదికి జగనన్న కాలనీలు సిద్ధం చేయండి : కమిషనర్

ప్రజాశక్తి -తిరువూరు : నవరత్నాలు పథకంలో భాగంగా పేద లందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాల నీల్లో నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసిన గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని తిరువూరు నగర పంచాయతీ కమిష నర్ డి.బాలక్రిష్ణ హౌసింగ్ అధికారులకు సూచించారు. స్థానిక పి.టి.కొత్తూరు ప్రాంతంలోని జగనన్న కాలనీల లేఅ వుట్లను ఆయన హౌసింగ్ అధికారు లతో కలిసి కమిషనర్ శనివారం పరిశీ లించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్లాబ్ లెవెల్ పూర్తి అయి న గృహాల లబ్ధిదారులకు వెంటనే రు ణాలు మంజూరుచేసి నిర్మాణాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ డిఇఇ ఎమ్.డి రహీముద్దీన్, పట్టణ ప్రణాళికా అధికా రి వెంకయ్య, ఏఈలు, సచివాలయ ఎమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నా రు.

ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగి ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వలాభాపేక్ష లేకుండా సాటి మనిషికి సహాయపడే తత్వాన్ని కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే సామాజిక అవగాహనా కలిగి ఉన్నట్లైతే ఇది సాధ్యమవుతుందని ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ఉద్బోధించారు. రెడ్ క్రాస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక కెబిఎన్ కళాశాలలో విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ క్లాస్సెస్ నిర్వహిస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల విద్యార్థులకు "విద్యార్థులు సామాజిక స్పృహ" అంశంపై ప్రత్యేక అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా డా. సమరం చేసిన సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా నవంబర్ 23 నుండి డిసెంబర్ 20 వరకు రెడ్‌క్రాస్ నిర్వహించిన రెడ్ క్రాస్ యూత్ ట్రాన్స్‌ఫోర్ట్ ట్రైనింగ్‌లో పాల్గొనిన కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో . జిల్లా రెడ్ క్రాస్ అసోసియేషన్ ఛైర్మన్ డా. సమరం, కాలేజీ ప్రిన్సిపాల్ వి. నారాయణరావు, కాలేజీ సెక్రటరీ టి. శ్రీనివాసరావు, పశ్చిమ మండల తహశీల్దార్ ఎం. మాధురి, రెడ్ క్రాస్ ప్రతినిధులు రాధికా అశోక్, సునీత, యోగ టీచర్ సాంబశివరావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, పక్కన డాక్టర్ సమరం

స్కూల్ గేమ్స్ సైక్లింగ్ ఎంపికకు విశేష స్పందన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) కృష్ణా జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ ఎడ్యుకేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో శనివారం నిర్వహించిన కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ సైక్లిస్టుల ఎంపిక ట్రయల్స్‌కు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. ఈ ఎంపిక ట్రయల్‌లో దాదాపు 60 మంది సైక్లిస్టులు పాల్గొన్నారు. కృష్ణా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సహకారంతో ఎస్‌జిఎఫ్ఐ కృష్ణా జిల్లా అండర్-14, 17 కార్యదర్శి తోట అజయ్ కుమార్ ఎంపిక ట్రయల్స్ నిర్వహించారు. వికాస్ కళాశాల రోడ్డులో సెలక్షన్ ట్రయల్స్‌ను వికాస్ ఎడ్యుకేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు, ఆటల్లో పాల్గొనేలా ఎస్‌జిఎఫ్ఐ ప్రోత్సహిస్తోందన్నారు. విద్యార్థులు కనీసం ఏదైనా క్రీడలు లేదా ఆటలలో పాల్గొనాలని, ఇది తదుపరి ఉన్నత విద్య మరియు ఉద్యోగ నియామకాలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలు, ఆటల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఎస్‌జిఎఫ్ఐ అండర్-14, -17 కార్యదర్శి తోట అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12, 13 తేదీల్లో అండర్-17, 19 బాలబాలికల అంతర్ జిల్లా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్, ఫిబ్రవరి 16 నుంచి 17 వరకు అండర్-14 ఛాంపియన్‌షిప్‌ను నరసరావుపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సైక్లిస్టుల ప్రదర్శన ఆధారంగా కృష్ణా జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించే బాలుర, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కృష్ణా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుగుణరావు, వికాస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు ఎంవి సత్య ప్రసాద్, టి శ్రీ లత, ఎం వెంకటేశ్వరరావు, విజయవర్ధ, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన బాలబాలికల జట్లు ఈకింద విధంగా ఉన్నాయి.

పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, కేశినేని ఫౌండేషన్ వారిచే అన్నా క్యాంటిన్ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తెలిపారు. శనివారం మొబైల్ అన్న క్యాంటీన్ 37వ డివిజన్ కాశేశ్వరరావు మార్కెట్ వస్త్రలత వద్ద తెలుగుదేశం యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర, కాండ్రేగుల జగదీశ్వరి చేతుల మీదుగా ప్రారంభించారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సొదరబోయిన ఏడుకొండలు, నాయకులు కొట్టేటి హనుమంతరావు, గణపా రాము, ఈగల సాంబ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు,చీపుర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి కంచికచర్ల : మత్తు పదార్థాలు, డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి హానికరమని నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ అన్నారు. యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ రూరల్ సర్కిల్ పరిధిలోని కంచికచర్ల లో విద్యార్థులతో కలిసి జాతీయ రహదారి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ వాడకం నిషేధం పై నినాదాలు చేశారు. ప్లే కార్డులు చేత బట్టి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు పివియస్ సుబ్రహ్మణ్యం, సోమేశ్వరరావు, మిక్ కళాశాల యస్ యస్ యస్ కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల సమీపంలో శుక్రవారం రాత్రి రెండు బైక్‌లు ఢీ కొన్న సంఘటనలో మందా వెంకట్రావు (18) అనే వ్యక్తి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడిది వీరులపాడు మండలం తాటిగుమ్మి. మృతదేహానికి పోలీసులు పోస్ట్ మార్టం నిర్వహించి శనివారం బంధువులకు అప్పగించారు.

రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి-నందిగామ : శ్రీ రామలింగేశ్వర స్వామి నూతన రథానికి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఆర్డీఓ రవీంద్ర రావు, తహశీల్దార్ నరసింహారావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిగామ పట్టణంలోని శ్రీ శుకశ్యామలంబ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం స్వామివారి రథోత్సవం కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామికి నూతనంగా ఏర్పాటు చేసిన రథాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. కోటి 30 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వాసిరెడ్డి మురళి,ఆలయ కార్యనిర్వహణాధికారి , నందిగామ ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఎ కోర్సుతో మంచి ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిఎంఎ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్) కోర్సు చేసిన వారికి దేశ విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజనల్ కౌన్సిల్ సభ్యులు పి.పానిక్కర్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల శేషసాయి కళ్యాణ మండపం నందు ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో సిఎంఎ విద్యార్థులకు సెమినార్ శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సిఎంఎ కోర్సు దేశంలో పేరెన్నిక కల కామర్స్ ప్రొఫెషనల్ కోర్సు అన్నారు. ఇందులో సిఎంఎ కోర్సు కామర్స్ విద్యార్థులకు అత్యుత్తమ కోర్సు అని ఈకోర్సు పూర్తి చేసిన వారికి మంచి అకౌంటెంట్‌గా ఉద్యోగ ఉన్నత అవకాశాలు పొందుతారని తెలిపారు. సిఎంఎ కోర్సును మూడు స్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి తరువాత ఇంటర్ కామర్స్‌లో చేసి సిఎంఎ కోర్సు చేస్తే బికాం సెకండియర్‌తో పాటు సిఎంఎ కోర్సు పూర్తి చేయవచ్చని తెలిపారు. బి.కాంతో పాటు మూడేళ్లలోపు పూర్తి చేయవచ్చని తెలిపారు. బికాం కోర్సు తరువాత సిఎంఎ చేరితో 18 నెలల్లో పూర్తి చేయవచ్చని తెలిపారు. ప్రముఖ ఛార్టడ్ అకౌంటెంట్ సుంకర పాపారావు విజయవాడ ఛాప్టర్ సెక్రటరీ పి. వినయ్ రంజన్, పాల్గొన్నారు.

చందాపురం జగనన్న కాలనీ పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని చందాపురం గ్రామంలో జగనన్న కాలనీలను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, నంది గామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నందిగామ ఆర్డీవో రవీంద్రరావు, ఎమ్మార్వోలు రాజకుమారి, నరసింహారావు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

8న వత్సవాయి మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-వత్సవాయి : ఈనెల ఎనిమిదో తేదీన వత్సవాయి మండల పరిషత్ సమావేశం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ చెంబేటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ వి ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సొసైటీ అధ్యక్షులు, వివిధ శాఖ అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరు మండలంలో 12 వేల ఎకరాల్లో దాళ్వా వరి, 190 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారిణి పద్మ శనివారం విలేకర్లకు తెలిపారు. ఇప్పటికి 9,000 ఎకరాలు పంట నమోదు చేశామన్నారు. రైతులందరు తాము వేసిన పంటను తప్పని సరిగా ఫిబ్రవరి 20వ తేదీ లోపు నమోదు చేయించుకోవడంతో పాటు ఈ-కెవైసి ద్వా రా రైతు వేలిముద్ర లేదా రైతు మొబైల్ నంబరుకు వచ్చే ఓటిపి ద్వారా తప్పు నిసరిగా తమ పంటను ధృవీకరించాలని కోరారు.

కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ప్రధాన ద్వారం ఎదురుగా శనివారం కాంట్రాక్టు కార్మికులు గేటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగునాడు కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు దర్శనపు స్వతంత్రకుమార్ మాట్లాడుతూ ఎన్‌టిటిపిఎస్ నందు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ కాంట్రాక్టు కార్మికులందరికీ బేషరతుగా పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. 3 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ ఉన్నత అధికారులకు తెలియపరిచి కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి మందడపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎం కీచకపర్వంపై విచారణ

మొవ్వ: స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం కె.సుబ్బారావు కీచకపర్వంపై అధికారులు శనివారం విచారణ నిర్వహించారు. మండల మహిళా సమాఖ్యలో అకౌంటెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జె.సునీత పట్ల అదే కార్యాలయంలో పనిచేసే ఎపిఎం కె.సుబ్బారావు అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు వేధింపులకు గురి చేస్తున్నాడని, అభయహస్తం నిధులు సైతం పక్కదారి పట్టించాడని ఆరోపిస్తూ శుక్రవారం మచిలీపట్నంలోని డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద బాధిత మహిళ జె.సునీతతో పాటు పలువురు మహిళలు ధర్నాచేసి పిడి పి.ఎస్‌ఆర్ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి పిడి స్పందించి మహిళా అధికారిని విచారణాధికారిగా నియమించారు. విచారణాధికారిగా మొవ్వ వెలుగు కార్యాలయానికి వచ్చిన స్త్రీ నిధి ఎజిఎం జి.వి.శ్యామలాదేవి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. బాధిత మహిళతో పాటు, సమాఖ్య పరిధిలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న మహిళల నుండి శ్యామలాదేవి వివరాలు రాబట్టి ఆధారాలు సేకరించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎపిఎం కె.సుబ్బారావు నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా విచారణాధికారి,స్త్రీనిధి ఎజిఎం శ్యామలాదేవి స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తదుపరి చర్యల నిమిత్తం విచారణ నివేదికను డిఆర్ డిఎ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్‌కు అందించనున్నట్లు తెలిపారు.

కేన్సర్ రాకుండా చూసుకోవాలి

గన్నవరం: గన్నవరం వి కే ఆర్ కళాశాలలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా శనివారం ఆడపిల్లల్లో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు వాసవ్య మహిళా మండలి,విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒమేగా హాస్పిటల్ వైద్యులు గీత రుక్మిణి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాత్ రూంకి వెళ్లినప్పుడు ఖచ్చితంగా సబ్బుతో చేతులు కడుక్కోవాలన్నారు. భోజనం చేసే ముందు కూడా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు.

గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో శనివారం వరల్డ్ కేన్సర్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కేన్సర్ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గురురాజు హోమియో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. రెడ్డి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖరరావు, అధ్యక్షా, కార్యదర్శులు అర్జా ప్రసాద్, వంగపండు బ్రహ్మాజీ, సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, మున్నాలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యన్నారాయణ, మాచర్ల రామకృష్ణ, శివరామకృష్ణ, వేణుగోపాలనాయుడు, బసవేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ట్రస్ట్ అధ్యక్షులు చిట్టిబాబు, కుటుంబరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెయ్యదూడల ఉత్పత్తి పెరగాలి

గన్నవరం(హనుమాన్ జంక్షన్) : నాణ్యమైన పెయ్యదూడల ఉత్పత్తి మరింతగా పెంచాలని పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు కోరారు. బాపులపాడు మండలం ఎ.సీతారాంపురం ఆర్‌బికెలో శనివారం జరిగిన పశు విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ముందే వీర్యకణాలను గుర్తించి పెయ్యి దూడలు మాత్రమే సంక్రమించే విధంగా జాగ్రత్తలు తీసుకుని పశు జాతిని పెంచొచ్చునన్నారు. పెయ్యి దూడల సీమన్ రూ.500లకు గేదెలకు చేస్తారన్నారు. అంపాపురం పశు వైద్యులు మండాది దుర్గ భవాని, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయిన బాబి, పశు వైద్య హెల్పర్ అశోక్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారులకు ఘన స్వాగతం

గన్నవరం : అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారులకు ప్రముఖ న్యాయవాది బెజవాడ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శి కొక్కిరిగడ్డ స్టాలిన్ ఘన స్వాగతం పలికి క్రీడాకారులను అభినందించారు. గన్నవరం విమానాశ్రయంలో శనివారం ఉదయం వీరు దిగారు. స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ కుమార్ గోగులమూడి, హనీత్, శివ ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్నారన్నారు.

పేదల ఇళ్లకే సంక్షేమ పథకాలు : మంత్రి

ప్రజాశక్తి-గూడూరు

గతంలో సంక్షేమ పథకాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేదనీ, నేడు పథకాలే అర్హులను వెతుక్కుంటూ ఇంటి దగ్గరకు వచ్చి

బుక్‌లెట్లు అందజేస్తున్న జోగి రమేష్

తలుపుకొట్టి మరీ అందజేసే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం రెండోరోజులో భాగంగా శనివారం గూడూరు మండలంలో 37 క్లస్టర్లు, 2,200 కార్డులు ఉన్న మల్లవోలు గ్రామ సచివాలయం – 1 పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. గుండు సీతామహాలక్ష్మి, మారిశెట్టి రజిని, చెరుకూరి నాగరాజు, గుంటూరు భాగ్యమ్మ, సిద్ధినేని వేణుగోపాలరావు, సోమరౌతు ప్రసాదు, ధన్మూరి నాగరాజు, చోడే సాంబశివరావు, రాసమళ్ల అన్నపూర్ణమ్మ తదితరుల ఇంటికి వెళ్లి వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు, సక్రమంగా అందాయా? లేదా? అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ కేవలం అర్హత ఉంటే చాలు, సంక్షేమ పథకాలు అందరికీ దక్కుతాయనే సంకేతం ఇచ్చేలా ప్రతి అడుగు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవోలు గ్రామ సర్పంచ్ బొర్రా సాంబయ్య, వైసిపి కన్వీనర్ సోమరౌతు రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు దాసరి రమేష్, గూడూరు ఎంపిపి సంగా మధుసూదనరావు, గూడూరు జెడ్పీటీసీ వేముల సురేష్ వెంకట రంగబాబు, వైసిపి అధ్యక్షులు తలుపుల కృష్ణారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఆర్‌బికె ఛైర్మన్ పర్ణం మహాలక్ష్మీనాయుడు(పెదబాబు), పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతీన్ ఖాన్, ఐదుగుళ్లపల్లి సచివాలయాల కన్వీనర్ ఆత్మూరి శ్రీనివాస ప్రసాద్, 9వ వార్డు మెంబర్ ముంగర వీరబాబు, పెడన ఇన్‌ఛార్జి, గూడూరు ఎంపిడిఓ డి.సుబ్బారావు, తహశీల్దార్ బి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత

రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-కోడూరు

సంక్షేమ పథకాలను కుల, మత, బేదాభిప్రాయాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర సాహిత్య అకాడమీ

కిట్లు అందజేస్తున్న శ్రీలక్ష్మి, రమేష్‌బాబు

చైర్మన్, అవనిగడ్డ నియోజకవర్గ వైసిపి పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి పేర్కొన్నారు. కోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారధులతో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి రానున్న ఎన్నికలలో కుట్ర రాజకీయాలు చేసి అధికారం దక్కించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారనారు. ఆయా ప్రయత్నాలు తిప్పికొట్టడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సిఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డికి పట్టంకట్టేలా కృషిచేయాలని కోరారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపొందటమే లక్ష్యంగా ఐకమత్యంతో కృషిచేద్దామని పిలుపునిచ్చారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కోడూరు మండల సచివాలయాల కమిటీ అధ్యక్షుడు కడవకొల్లు శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్నా షైనీ, ఉల్లిపాలెం పంచాయతీ సర్పంచ్ వెర్రి పావని, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, వైఎస్సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీర వెంకటనారాయణరావు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

'వాల్తేరు వీరయ్య' కలెక్షన్ల హోరు : బాబీ

గన్నవరం: గన్నవరం విమానాశ్రయంలో వాల్తేరు వీరయ్య సినిమా డైరెక్టర్ బాబీ శనివారం సందడి చేశారు. హైదరాబాద్ నుండి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆయనకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ సినిమా విడుదలై నాలుగు వారాలు గడిచినా కలెక్షన్స్ భారీగా వస్తున్నాయన్నారు. సినిమాని తెలుగు రాష్ట్రాలతో పాటు అబ్రాడ్‌లో ఉన్న తెలుగు ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రేక్షకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవితో సినిమా తీయడమే పెద్ద గిఫ్ట్‌గా భావిస్తున్నానన్నారు. సినిమా బృందం మొత్తం విజయోత్సవ ఆనందంలో ఉన్నామన్నారు. మెగా ఫ్యామిలీతో త్వరలో మరో సినిమా చేయనున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్‌కు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. ద్వారకాతిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వెళుతున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న బాబీ

నేడు, రేపు ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేక శిబిరాలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆధార్ అప్డేట్ (నవీకరణ)కు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 6 కేంద్రాలలో ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ శిబిరాలను ఆది, సోమవారాల్లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆధార్ కార్డు కేటాయించి 10 సంవత్సరాలు పూర్తయిన వారికి డాక్యుమెంట్ అప్డేట్, 5, 15 సంవత్సరాలు వయస్సు దాటిన పిల్లలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ సేవలు ఈ ప్రత్యేక శిబిరాల్లో సేవలు అందిస్తున్నామని వివరించారు. కలెక్టరేట్‌తోపాటుగా మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ గుడివాడ, బంటుమిల్లి తపాలా కార్యాలయాల్లో ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొబైల్, డాక్యుమెంట్ అప్ డేట్‌కు రూ.50, బయోమెట్రిక్ అప్డేట్ (వేలిముద్రల నవీకరణ)కు రూ.100 ఈ శిబిరాల్లో అందించే ఆధార్ సేవలకు రుసుంగా చెల్లించాలన్నారు. ఆధార్ను తిరిగి ధ్రువీకరించుకొనుటకు గుర్తింపు (పిఒఐ), చిరునామా (పిఓఏ) పత్రాలను సమర్పించాలన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు

సంఘ సభ్యులను అన్నివిధాల ఆదుకుంటామని ముదునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్ పాలడుగు సత్యనారాయణ అన్నారు. సంఘం నుంచి రుణం తీసుకున్న ఇద్దరు సభ్యులు మొవ్వ లక్ష్మణరావు, దెక్క అంజయ్య ఇటీవల మరణించగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు చొప్పున బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ సభ్యులను అన్ని విధాల ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. సంఘ సీఈవో తుమ్మల శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆంజనేయరాజు, దాసే రవి, నాగరాజు, మాజీ సర్పంచ్ పి.శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మక్కెన శ్రీనుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం వెటర్నరీ కళాశాలలో శస్త్ర చికిత్స, రేడియాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న ఆచార్య డాక్టర్ మక్కెన శ్రీనుకు ఉద్యోగోన్నతి లభించింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని గరివిడి పశు వైద్య కళాశాల అసోసియేట్‌గా ఆయన్ను నియమిస్తూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ ఆదేశాలు ఇచ్చింది. శ్రీను గన్నవరం కళాశాలలో పశు వైద్య సేవల విస్తరణకు ఎంతో కృషి చేశారు. గన్నవరం పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు శ్రీను కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో అజయ్‌వర్మకు తృతీయస్థానం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బందరు కుర్రోడు మూడో స్థానంలో నిలిచాడు. మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గట్టే అజయ్ వర్మ జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని మూడో స్థానం సాధించాడు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగా మెడల్ అందుకున్నాడు. అజయ్ వర్మను పలువురు అభినందించారు.

పేదల కోసం పనిచేసిన నాగభూషణం

ప్రజాశక్తి-గన్నవరం

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పార్టీ బలోపేతానికి ముక్కామల పెద్ద నాగభూషణం కృషిచేశారని సిపిఐ నాయకులు పెద్దు వెంకటరత్నం అన్నారు. గన్నవరం సిపిఐ కార్యాలయంలో ఎం.పెద్ద నాగభూషణం 92వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు,కాట్రగడ్డ రామచంద్ర జోషి,కట్టేవరపు విజయరావు,నూతక్కి మోహనరావు,సిహెచ్ వెంకటేశ్వరవు, శ్రీను,రేమల్లి రాజేష్,బాబు,సిహెచ్ భవాని, నరేష్, పవన్ నివాళులర్పించారు.

బాలోత్సవంలో 'ఎంకె బేగ్' స్కూల్ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనవరి 29,30,31 తేదీలలో అమరావతి బాలోత్సవం (5వ పిల్లల పండుగ) వారిచే నిర్వహించిన వివిధ పోటీలలో అజిత్‌సింగ్ నగర్‌లోని ఎంకె.బేగ్ మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్లు పొందినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్.ఇమామ్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు ఒక జ్ఞాపిక కూడా బాలోత్సవం నిర్వాహకులు బహుకరించారన్నారు. బాలోత్సవంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ ప్రాంగణంలో జరిగిన అసెంబ్లీలో సర్టిఫికెట్లు బహూకరించినట్లు ఇమామ్ బాషా చెప్పారు. విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన టీచర్లకు కూడా ఇమామ్ బాషా అభినందనలు తెలిపారు.

కంటి కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ : కళ్లకు కూడా క్యాన్సర్ రావచ్చని, ప్రతి ఒక్కరూ కంటి క్యాన్సర్ ఫట్ల అవగాహన అసరమని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు డాక్టర్ అనసూవ గంగూలీ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ నందు కళ్ల క్యాన్సర్‌పై అవగాహణా సదస్సు శనివారం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలలో కంటి క్యాన్సర్‌పై అవగాహన చాలా తక్కువగా ఉందని , చాలా కొద్ది మందికి కళ్లల్లో కూడా క్యాన్సర్ రావచ్చని తెలిపారు. కంటి క్యాన్సర్ అనేది కంటిలో, కంటి చుట్టూ ఉన్న టిషఉ్యలలో లేదా కనురెప్ప భాగా లలో వచ్చే అవకాశం ఉందన్నారు. దీని వలన చూపు కోల్పో తామని, కొన్ని సందర్భాలలో ప్రాణాలు కూడా పోవచ్చున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇఒ జివిడిఎన్. లీలా కుమార్, చైర్మన్ ఇంజం కేశవరావు

నేడు తిరుపతమ్మ కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణ మహెూత్సవం ఆదివారం రాత్రి 8-42 నిముషాల కు జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి దేవస్థానం వారు విస్తత ఏర్పాట్లు చేశారు. కళ్యాణా న్ని నిర్వహించేందుకు భారీ వేదిక, ఎక్కువ మంది వీ క్షించేందుకు గ్రామం లోని పలు సెంటర్లల్లో డిజిటిల్ స్ర్కీన్ లను ఏర్పాట్లు చేశారు. దీక్ష స్వాములు తిరుముడులు సమర్పంచెందుకు శ్రీ స్వయం భు శంబు లింగేశ్వర స్వామి శివాలయం లో అలాగే వేణు గోపాల స్వామి, ధర్మ పురి నరసింహా స్వామి, సీతారామాలయం లో పలు ఆలయాల్లో శా మియానాలు ఏర్పాటు చేసి స్వాములు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. మున్నేటి అవతల వున్న శ్రీ తిరుపతమ్మ ఆడి టో రి యం లో సుమారు 30 వేల మందికి భోజనాలు సిద్ధం చేస్తున్నారు. జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ ప్యాకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచినట్ల ఆలయ కార్యనిర్వాహణాధి కారి. జి వి డి ఎన్. లీలా కుమార్. చై ర్మన్. ఇంజం. కేశవరావు. లు తెలిపారు. నందిగామ డివిజన్ ఏసీపీ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సీఐ నాగమురళి, పెనుగంచిప్రోలు, ఎస్ఐ హరిప్రసాద్‌లు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు.

ఏర్పాట్ల పరిశీలన

విజయవాడలో ప్రప్రథమంగా

'అను' హాస్పిటల్లో బ్రెస్ట్, ఎండోక్రైన్ సర్జరీ సేవలు

- డే కేర్ విధానంలో రొమ్ము పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ప్రజల మన్ననలందుకుంటున్న అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నందు మరో ప్రత్యేక విభాగం ప్రారంభమైంది. ప్రఖ్యాత బ్రెస్ట్ అండ్ ఎండోక్రైన్ సర్జన్ డాక్టర్ కె. సతీష్ చైతన్య ఆధ్వర్యంలో, నగరంలోనే ప్రప్రథమంగా బ్రెస్ట్ సర్జరీ, ఎండోక్రైన్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. నూతనంగా ప్రారంభించిన విభాగాల గురించి తెలియజేసేందుకు ఎనికేపాడులోని అను ఇనిస్టిట్యూట్ లో శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులతో కూడిన తమ హాస్పిటల్స్ ద్వారా నాణ్యమైన వైద్య చికిత్సలను అందిస్తున్నామని అన్నారు. ఆ క్రమంలోనే.. బ్రెస్ట్, ఎండోక్రైన్ సర్జరీల ప్రత్యేక విభాగాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ నందు సేవలందించిన ప్రముఖ బ్రెస్ట్ అండ్ ఎండోకేర్ సర్జన్ డాక్టర్ సతీష్ చైతన్యను అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం డాక్టర్ కె. సతీష్ చైతన్య మాట్లాడుతూ రొమ్ముల్లో సమస్యలు, హార్మోన్ అసమతుల్యతలను నిర్లక్ష్యం చెయ్యొద్దని సూచించారు. రొమ్ముల్లో నొప్పి, వాపు, గడ్డలు, చనుమొనల నుంచి డిశ్చార్జి కావడం వంటి లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలని చెప్పారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే మొట్టమొదటిసారిగా బ్రెస్ట్ సర్జరీ, ఎండోక్రైన్ సర్జరీ

సేవలను తమ హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. బ్రెస్ట్ అండ్ ఎండోక్రైన్ విభాగంలోని చికిత్సల వివరాల కోసం 9542108108 నంబరులో సంప్రదించాలని డాక్టర్ శ్రీదేవి సూచించారు. ఈ సమావేశంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ భానుప్రవీణ్, డాక్టర్ బత్తుల కవిత, అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో శుభమ్ బర్ధన్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు సవరించాలని ఆందోళన

ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక బడ్జెట్ అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా స్థానిక గవర్నర్‌పేటలోని లెనిన్ సెంటర్‌లో శనివారం సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బడ్జెట్ ప్రతిపాదనలు సవరించాలని, బడ్జెట్‌ను వ్యతిరేకించాలని నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళనలో పాల్గొంటామని తెలిపారు. ధర్నానుద్దేశించి సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు ,సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎంవి సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, ప్రజాసమస్యలు పరిష్కారం చేయని కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రోజుకి 30 మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నేటి యువతలో 29 శాతం నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు. 41 శాతం సంపద ఒక శాతం మంది చేతుల్లో కేంద్రీకరించబడి ఉందన్నారు. శతకోటేశ్వర్లు రోజుకి రెండున్నర కోట్లు సంపాదిస్తుంటే 35 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. నిత్యాసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ ప్రవేటీకరణ చేయవద్దని ,కార్మిక సంక్షేమ చట్టాలు తేవాలని, బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయాలని కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయని గుర్తు చేశారు .కానీ కేంద్ర ప్రభుత్వ కేటాయింపుల్లో రైతులకు ఇచ్చే సబ్సిడీలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ సబ్సిడీలు, ఐసిడిఎస్ పథకం, ఆరోగ్య రంగం, ఉపాధి హామీ పథకం ,పెన్షన్ తదితర ప్రజా సంక్షేమాలకు గత సంవత్సరంతో పోలిస్తే కేటాయింపులు తగ్గించారని విమర్శించారు .ఇటువంటి చర్య వలన ప్రజలపై ధరల భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.60 వేల కోట్లకు పైగా ప్రభుత్వ ఆస్తుల అమ్మకం ఈ బడ్జెట్లో చేశారన్నారు. .మరోపక్క 15 లక్షల కోట్ల రూపాయల వరకు అప్పులు చేయనున్నట్లు ప్రకటించారన్నారు.బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే ప్రభుత్వ ప్రకటనలకు, వాస్తవాలకు చాలా తేడా ఉందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి కూడా విభజన చట్టం ప్రకారం అవసరమైన నిధులు కేటాయించలేదని అన్నారు. మధ్యతరగతి ఆదాయ పన్ను మార్పులు కూడా తక్కువ శాతం మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ప్రభుత్వం మార్పులు చేయకుంటే రానున్న రోజుల్లో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఏ కమల ,కే దుర్గారావు, ఎం సీతారాములు ,వై సుబ్బారావు, ఎం బాబురావు, తిరుపతమ్మ, సిహెచ్ మురళి, ఎం డేవిడ్, సిహెచ్ నరసింహులు, కొండ, జగదీష్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంతో రెండు జిల్లాల ప్రజల కల సాకారం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల కష్ణా నదిపై నిర్మించనున్న బ్రిడ్జి వల్ల దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాల ప్రజల కల సహకారం కానున్నదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. శనివారం ఆర్‌వి అసోసియేట్స్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రిల్లింగ్ మరియు సాయిల్ టెస్ట్ పనులను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పర్యవేక్షించారు. అనంతరం బల్లకట్టుపై నది అవతల తీరం వరకు వెళ్లి వంతెన సర్వే పనుల విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ 7, 8 దశాబ్దాలుగా రెండు జిల్లాల ప్రజలు వంతెన సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో తాము ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దష్టికి బ్రిడ్జ విషయాన్ని తీసుకురావడంతో స్పందించి నాబార్డ్ నిధుల నుండి 60 కోట్ల మంజూరు చేశారని, బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అధికారులు, స్థానిక నాయకులు, ఆర్వీ అసోసియేట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌కు మరో ఫ్లైఓవర్ నిర్మించాలి

- టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ : సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌పై పెరిగిన ట్రాఫిక్ రద్దీ వలన తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వీటి నివారణకు ఫ్లైఓవర్ పక్కనే మరొక ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎంవి ఆంజనేయులు కోరారు. స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్ పై ట్రాపిక్ రద్దీని తగ్గించటం కోసం ప్రస్తుత ఫ్లైఓవర్ ప్రక్కనే మరో ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశామన్నారు. రైల్వే ట్రాక్‌కు ఉత్తరం వైపున ఉన్న సింగ్ నగర్, వాంబే కాలనీ, కండ్రిక, పాయకాపురం, ఉడా కాలనీ, రాజీవ్ నగర్, సుందరయ్యనగర్, శాంతినగర్, న్యూ రాజరాజేశ్వరీపేట. నందమూరినగర్, ఆంధ్రప్రభ కాలనీ, తదితర ఏరియాలన్నింటిలో కలిపి లక్షన్నర మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, వీరందరూ సిటీలోకి వెళ్లాలంటే ఈ ఫ్లైఓవర్ మీదుగా మాత్రమే వెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. సిటీ పరిధిలోని ఈ ప్రాంతాలతోబాటుగా నున్న, పాతపాడు, మంగళాపురం, ఆగిరిపల్లి, తదితర ప్రాంతాలనుండి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, సిటీ బస్సులు, స్కూలు, కాలేజి బస్సులు, చెత్తతరలించే మున్సిపల్ వాహనాలు, నూజివీడు, సత్తుపల్లి ప్రాంతాల నుండి ఆర్‌టీసి బస్సులు, ఇతర వాహనాలు వేలాదిగా ప్రతి రోజూ ఈ ఫ్లైఓవర్ మీదుగానే ప్రయాణించటంతో ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ రద్దీ పెరిగిందని అన్నారు. ఫ్లైఓవర్ రెండు లైన్లదే కావటంతో ట్రాపిక్ జామ్‌లు నిత్యకృత్య మయ్యాయని, దాదాపు ప్రతిరోజూ చిన్నవో పెద్దవో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు ఆ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై మరో ఫ్లైఓవర్ నిర్మించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ఫ్లైఓవర్ తొలగించి, దానిస్థానంలో 4 లేదా 6 లైన్ల ఫ్లైఓవర్‌ను నిర్మించటం, లేదా ఇప్పుడు ఉన్న ఫ్లైఓవర్ ను ఆనుకొని మరో రెండు లైన్ల ఫ్లైఓవర్ ను నిర్మించటం, ప్రస్తుతం ఉన్న ఫ్లైఓవర్‌కు పశ్చిమాన డాబా కొట్ల సెంటర్ నుండి ప్రారంభించి రైల్వే ట్రాక్ మీదుగా ఫ్రూట్ మార్కెట్ రోడ్డు వైపుకు చేరేవిధంగా మరో ఫ్లైఓవర్‌ను నిర్మించటం వంటి మూడు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించి, కార్యాచరణకు పూనుకోవాలని కోరారు. పెరిగిన ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, డాబా కొట్ల సెంటర్‌నుండి రైల్వే ట్రాక్ మీదుగా మరో ఫ్లైఓవర్‌ను సత్వరమే నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు విఎస్ రామరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

స్థాయిసంఘ సమావేశాల్లో జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలనీ, జిల్లా ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషిచేయాలని కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక కోరారు. శనివారం జరిగిన స్థాయి సంఘాల సమావేశాల్లో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఫొటోలు,వీడియోలతో సహా తన వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పలువురు జెడ్పీటీసీలు కూడా ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిని అరికట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అన్ని జిల్లాలను మంచి స్థానంలో నిలబెట్టాలన్నారు. ఈ సమావేశాల్లో ఆయా సంఘాల్లో సభ్యులతో పాటు జడ్పీ సీఈవో జి.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, డీపీవో నాగేశ్వరనాయక్, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాల లక్ష్యాలు పూర్తిచేయాలి

రాబోయే రెండు, మూడు మాసాలు అనుకూలమని, జిల్లాలో గృహనిర్మాణం వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని హారిక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్‌లో 1వస్థాయి ప్లానింగ్, ఆర్థికం,2 వ స్థాయి గ్రామీణాభివృద్ధి,4వ స్థాయి విద్య, వైద్యం,7 పనులు స్థాయి సంఘ సమావేశాలు చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జరిగాయి. తొలుత గ్రామీణాభివృద్ధి అంశంపై నిర్వహించిన 2వ స్థాయి సంఘ సమావేశానికి ఛైర్ పర్సన్ అధ్యక్షత వహించి గృహ నిర్మాణం, ఉపాధిహామీ, చేనేత జౌళి, డిఆర్‌డిఎ శాఖల ప్రగతి సమీక్షించారు. సిఎం ఆశయాల అనుగుణంగా

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

జిల్లాలో జగనన్న లే అవుట్లలో మెరక, అప్రోచ్ రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం వంటి -కనీస మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ముమ్మరంగా ఉపాధి పనులు చేపట్టాలి

ఉపాధిహామీ పథకం కింద కృష్ణాలో ఇప్పటిదాకా 54 లక్షల పని దినాలు కల్పించి, రోజుకు సరాసరి వేతనం రూ.236 రూ.లు అందిస్తున్నామని ఉప్పాల హారిక తెలిపారు. వచ్చే వేసవిలో చెరువులు, పంట కాలువలు, బోదెలు. పూడిక తీత పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. కాలువ కట్టపై మొక్కలు నాటించాలన్నారు. ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ పథకం క్రింద పరిశ్రమలు స్థాపనకు తయారీ రంగంలో రూ.50 లక్షల వరకు, సేవారంగంలో రూ.20 లక్షల వరకు సబ్సిడీ పొందొచ్చునన్నారు. ఈ పథకం క్రింద 167 ధరఖాస్తులను బ్యాంకులకు పంపగా 66 మంజూరై 37 యూనిట్లు స్థాపించామన్నారు. స్వామిత్వ పథకం క్రింద జిల్లాలో గ్రామకంఠం భూముల సర్వే ప్రగతిపై ఛైర్ పర్సన్ ఆరా తీశారు. గన్నవరంలో డంపింగ్ యార్డు లేదనీ, రోడ్ల ప్రక్క చెత్త డంపింగ్ చేస్తున్నారని కో-ఆప్షన్ సభ్యులు ప్రస్తావించారు. గన్నవరం, కేసరపల్లి గ్రామాల్లో చెత్తను సేకరించి ఎరువుగా మార్చే ప్రక్రియ కోసం తీసుకెళ్లామని జిందాల్ కంపెనీ ప్రతినిధులు తెలిపారని డీపీవో ఎన్.వి.నాగేశ్వర్ నాయక్ సమాధానమిచ్చారు.

మిల్లర్లతో ప్రభుత్వానికి చెడ్డపేరు

అనంతరం వ్యవసాయం అంశంపై జరిగిన 3వ స్థాయి సంఘ సమావేశంలో వైస్ ఛైర్ పర్సన్ గరికిపాటి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. జడ్పీ ఛైర్ పర్సన్ పాల్గొని వ్యవసాయ అనుబంధ అంశాలపై రైతుల సమస్యలపై సమీక్షించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలులో సంచుల కొరత, మిల్లు వద్ద తేమశాతములో తేడాలు వల్ల రైతులు నష్టపోతున్నారని, మిల్లర్ల పొరపాటు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఛైర్ పర్సన్ అధికారులను కోరారు. అధికారులు బాధ్యత రాహిత్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని గుడివాడ రూరల్ జెడ్పీటీసీ గోళ్ళ రామకృష్ణ ప్రస్తావించారు.

అధికారుల గైర్హాజర్‌పై అసహనం

జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలకు ఎన్‌టీఆర్, ఏలూరు జిల్లాల కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడం పట్ల ఛైర్‌పర్సన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరుకు నివేదించాలని సీఈవోకు సూచించారు. 5 వ స్థాయి స్త్రీ సంక్షేమం, రక్షణ, దుట్టా సీతా రామలక్ష్మి అధ్యక్షతన,6స్థాయి సాంఘిక సంక్షేమం వైస్ ఛైర్ మన్ గుడిమళ్ళ కృష్ణం రాజు అధ్యక్షతన జరిగాయి.

ఎస్‌విఎల్‌లో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని ఎస్వీఎల్ క్రాంతి కళాశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి యువ నాయకులు సింహాద్రి వికాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని

ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూసి వారిలోని వ్యాపార దృక్పథాన్ని ప్రోత్సహిస్తూ ప్రచారంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా అభివృద్ధి సాధించగలుగుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్లు ఎన్వి నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పాకశాస్త్రంలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆహార పదార్థాలతో కూడిన స్టాళ్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు 20 రకాల ఆహార పదార్థాలు తయారుచేసి ప్రదర్శించారు.

నేటి సింధు స్నానాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కోడూరు

హంసలదీవి గ్రామపంచాయతీ పరిధిలోని పాలకాయతిప్ప బీచ్ వద్ద మాఘ శుద్ధ పౌర్ణమి ని పురస్కరించుకొని

ఆదివారం జరుగు సింధూ స్నానాల ఏర్పాట్లను డిఎల్‌పిఒ జ్యోతిర్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా సింధూ స్నానాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. వీరి వెంట ఇంచార్జ్ ఎంపీడీవో నాగ రేవతి, గ్రామపంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆదేశాల మేరకు ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ జి.నూకరాజు విద్యార్థులకు మత్తు పదార్థాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్(పిపిటి) ద్వారా అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని గమ్యస్థానాలకు చేరే వరకు కృషి చేయాలని సూచించారు. మత్తు పదార్థాలతో మానసికంగా, శారీరకంగా కూడా బలహీన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి

ఇఎపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి

ప్రజాశక్తి-పెదపారుపూడి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను

గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న నాగిరెడ్డి తదితరులు

ఉగాది పండుగ నాటికి పూర్తి చేయాలని ఇఎపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి కోరారు. పెదపారుపూడి మండలంలోని ఈదులమద్దాలి గ్రామంలో జగనన్న ఇళ్ల కాలనీల్లో గృహాల నిర్మాణాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగనన్న గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, కార్యదర్శి సిహెచ్ ఆంజనేయులు, ఏపీఎం వసంతరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి : ఎంపిడిఒ

గన్నవరం :ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమమని ఎంపిడిఒ జి.ఎస్ వి శేషగిరిరావు అన్నారు. ఉంగుటూరు మండలం పెద అవుటపల్లి గ్రామ సచివాలయం కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులతో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల సచివాలయ కోఆర్డినేటర్ ఆదినారాయణ రెడ్డి (నాని, గ్రామ సచివాలయాల కన్వీనర్లు గొట్టుముక్కల మాధవరావు, ఎం.డి.రషీద్, వెంకాయమ్మ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మడుగు రవి, దొడ్ల సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

11న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి : న్యాయమూర్తి

ప్రజాశక్తి-గుడివాడ

ఈ నెల 11న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రజని తెలిపారు. శనివారం స్థానిక కోర్టులో లోక్‌అదాలత్‌పై పోలీసు అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు భవన సముదాయాల్లో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎ.పూర్ణిమ, కిషోరకుమార్, శ్రీదేవి, డిఎస్‌పి సత్యానందం, లోక్ అదాలత్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కెసిపి షుగర్స్‌లో మినప గుళ్ల పరిశ్రమ ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి

ఈ ప్రాంత రైతులతో కేసీపీకి ఉన్న అనుబంధాన్ని వీడలేకే మినపగుళ్ల పరిశ్రమను ప్రారంభిస్తున్నట్లు కెసిపి షుగర్స్ యూనిట్ హెడ్. వై.సీతారామరాజు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీపురంలో కెసిపి షుగర్స్ ప్రారంభంలో శనివారం

రాత్రి మినపగుళ్ల పరిశ్రమను పూజలు చేసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎప్పటిలాగానే ఈ ప్రాంత రైతుల సహకారంతో పరిశ్రమ అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతుల అభివృద్ధి - వినియోగదారులకు నెంబర్ వన్ క్వాలిటీ మినుములు అందించటమే కేసీపీ యాజమాన్యం ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ వైఎస్ఆర్ దాస్ మాట్లాడుతూ లక్ష్మీపురం కేసీపీ పరిసర గ్రామాల రైతులు ఈ ప్లాంట్ సద్వినియోగం చేసుకుని కేసీపీ యాజమాన్యానికి సహకరిస్తూ, సంస్థ అభివృద్ధికి, తమ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. ఈ మినప గుళ్ల ప్లాంట్ నిర్మాణం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న మిల్ టెక్ కంపెనీ వారు తయారు చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంత్రాలతో ఈ ప్లాంట్ నిర్మించినట్లు వివరించారు. ఆధునాతన యంత్రాల ద్వారా నెంబర్ వన్ క్వాలిటీ మినప గుళ్ళు కస్టమర్లకు లభిస్తాయని తెలిపారు. డస్ట్ ఫ్రీ, స్టోన్ ఫ్రీ, బెటర్ పాలిష్ మినప గుళ్లు ఈ దాల్ మిల్ ప్రత్యేకతలని తెలిపారు. మిల్ టెక్ కంపెనీ ఛానల్ పార్టనర్ చిట్టూరి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాల్ మిల్ నిర్మించే అవకాశం కలిగించిన కేసీపీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ దాల్ మిల్ ద్వారా వినియోగదారులకు ప్రస్తుత మార్కెట్లో లభించే మినప గుళ్ల కంటే నాణ్యమైన మినపగుళ్లు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు జీఎం వి.పున్నారావు, లక్ష్మీపురం ప్లాంట్ జీఎం (అడ్మిన్) జి.బుల్లి పిచ్చియ్య, ఫైనాన్స్ మేనేజర్ సంపత్ కుమార్, మేనేజర్లు తుమ్మల శ్రీనివాసరావు, రామకోటిరెడ్డి, మిల్ టెక్ కంపెనీ మేనేజర్ గోవిందరాజు, అశ్వనీ కుమార్, కేసీపీ అధికారులు పాల్గొన్నారు.

కొండపావులూరులో లేఅవుట్లను పరిశీలిస్తున్న వీఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్

జగనన్న గృహాల నిర్మాణం వేగవంతం చేయండి

వీఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం గన్నవరం మండలం కొండపావులూరు ప్రాంతంలో జరుగుతున్న జగనన్న సంపూర్ణ గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం అమలు విషయంలో జాప్యం జరగకుండా స్పెషల్ ఆఫీసర్లు దృష్టి సారించి జగనన్న ఇళ్ళ లే అవుట్లలో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లేఅవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పించాలన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు కూడా గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురునాథ్, హౌసింగ్, యుసిడి క్షేత్ర స్థాయి సిబ్బంది, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.68 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : ప్రమాదవశాత్తు చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంకు తరుపునుండి వచ్చిన రూ.68 లక్షల చెక్కును ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా శనివారం అందజేశారు. నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గత ఏడాది ఏప్రిల్ 16న ప్రమాదవశాత్తూ తన నివాస భవనం పైనుండి పడి చనిపోయిన కానిస్టేబుల్ సొంటి వీరబాబు భార్య కేసాని బేబీకి ఆయన రూ.60 లక్షలు అందజేశారు. వీరబాబు ఇద్దరు పిల్లల చదువు నిమిత్తం ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, ఎఒ రంగారావు, యాక్సిస్ బ్యాంకు సర్కిల్ హెడ్ జె.రవీంద్రనాథ్, సర్కిల్ శాలరీ హెడ్ ఎం.వి.ఎస్. కిషోర్, క్లస్టర్ హెడ్ వరున్, బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, సిఎస్ఎం కె.వి. ప్రసన్న కుమార్, పోలీసు ఉద్యోగుల సంఘం: అధ్యక్షులు సోమయ్య పాల్గొన్నారు.

6 నుంచి యూత్ ఫెస్ట్

14 వరకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు నగరంలో యూత్‌ఫెస్ట్ నిర్వహించనున్నట్లు ఫెస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షులు గరికపాటి విజయ్‌ప్రకాష్ తెలిపారు. స్థానిక బలోత్సవ భవన్‌లో యూత్‌ఫెస్ట్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ 9 రోజులపాటు జరిగే ఈ యూత్‌ఫెస్ట్‌లో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. కృష్ణలంక ఎపిఎస్ఆర్ఎం స్కూల్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు, సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో క్రికెట్ పోటీలు, వాంబేకాలనీ ఇ-బ్లాక్‌లో షటిల్ డబుల్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే వెస్టర్న్ డ్యాన్స్ (గ్రూపు), జానపద నృత్యాలు, కోలాటం, బృందగానం పోటీలను గవర్నరుపేట రాఘవయ్యపార్కు సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో జరుగుతాయని పేర్కొన్నారు. యూత్ ఫెస్ట్ ఆహ్వాన సంఘం చైర్మన్‌గా ఆంధ్రా హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ పివి రమణమూర్తి, గౌరవాధ్యక్షులుగా సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, అధ్యక్షులుగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎ పూర్ణానంద్ వ్యవహరిస్తారని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.విజయ్‌ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారిగా ఎస్.రంగారావు, కార్యదర్శిగా ఎన్.నోహిత్ కృష్ణ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రదానం జరుగుతుందని తెలిపారు. యువజన సంబరాల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. నగరంలోని విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, క్రీడా అసోసియేషన్లు, క్రీడాకారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యూత్ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూత్ పెస్ట్ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కార్యదర్శి నోహిత్ కృష్ణ పాల్గొన్నారు.

హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : హెపటైటిస్ బి వైరస్ కి టీకా (వ్యాక్సిన్) ను అన్ని ఎఆర్‌టి కేంద్రాల్లో ఈనెల 6వ తేదీ నుండి ఉచితంగా అందించనున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో హ్యపిటైటిస్ బి వ్యాక్సిన్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెపటైటిస్ బి ఒక కాలేయ సంబంధిత వ్యాధిఅని, ఇది సోకిన వ్యక్తి రక్తం, వీర్యం ఇతర శరీర ద్రవాల ద్వారా ఇతరులకు సోకుతుందని అన్నారు. జ్వరం, అలసట, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, కడుపునొప్పి, మూత్రం రంగుమారడం, కామెర్లు వంటివి వ్యాధి లక్షణాలని పేర్కొన్నారు.

కేన్సర్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రపంచ కాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఉషారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ పండిటి, జాన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ దేవి, డిపిఎం డాక్టర్ నవీన్, డాక్టర్ పద్మావతి, ఎన్‌సిడి కార్యక్రమ అధికారి డాక్టర్ మాధవి, డాక్టర్ ముబీన్ పాల్గొన్నారు.

ఎవరికి వారే యమునా తీరే...!

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు నేతల మధ్య సమన్వయం సమస్యగా మారుతుందనే ఉద్దేశంతోనే పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి కాంట్రాక్టర్‌తో శంకుస్థాపన చేయించారనే వ్యాఖ్యానాలు ఆ పార్టీ శ్రేణుల నుండి వినిపిస్తున్నాయి. కృష్ణాజిల్లాలోనూ అధికార వైసిపి నేతల మధ్య ఇదే పరిస్థితి నెలకొంది. వారి మధ్య అంతర్గత విబేధాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎన్నికల అనంతరం టిడిపి నుండి వైసిపి తీర్థం పుచ్చుకున్న గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్‌తోపాటు గుడివాడ ఎంఎల్ఎ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)పై వైసిపి నేతలు దుట్టా రామచంద్రరావు, యార్లగడ్డ వెంకట్రావు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. వీరి వ్యాఖ్యలకు వంశీ కౌంటర్ కూడా ఇచ్చారు. ఈ వ్యవహారానికి కొద్దిరోజుల ముందే అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు అనుచరులు బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి పిఎ గరికపాటి శివపై దాడికి పాల్పడటం సంచలనం సృష్టించింది. అలాగే పెడన ఎంఎల్ఎగా ఉన్న మంత్రి జోగి రమేష్, కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము గ్రూపుల మధ్య కూడా పొసగడం లేదు. జిల్లా పరిషత్ వారు ప్రచురించిన పదో తరగతి పరీక్షల మెటీరియల్ పంపిణీలో జాప్యం జరగడానికి వారి మధ్య నెలకొన్న విబేధాలే కారణమని ప్రచారం జరుగుతోంది.

భూ కేటాయింపుపై వివాదం

ఆర్‌టిసి బస్టాండ్, రైతుబజార్, సత్యసాయిబాబా టెంపుల్, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలన్నింటికి సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్ పక్కన ఖాళీగా ఉన్న ఐదెకరాల్లో వైసిపి కార్యాలయ నిర్మాణానికి రెండెకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాంతంలో గజం స్థలం విలువ రూ.40 వేల వరకూ ఉంది. మొత్తం ఈ భూమి విలువ రూ.38.40 కోట్లు ఉంటుందని అంచనా. ఇంత ఖరీదైన ప్రభుత్వ భూమిని పార్టీ కార్యాలయానికి కేటాయించడంపై ప్రధాన ప్రతిపక్షం టిడిపితోపాటు పలువురు రాజకీయ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

దస్తావేజులు పోయినవి

మైలవరం మండలం, పుల్లూరు గ్రామ కాపురస్తుడు అప్పిడి వెంకట సత్యన్నారాయణరెడ్డి తండ్రి : రంగారెడ్డి, నాకు మైలవరం మండలం, పుల్లూరు గ్రామంలో డాక్యుమెంట్ నెం. 1644/1988, 514/2003, 513/2003, 786/1981ల ద్వారా పుల్లూరు గ్రామ ఆర్.యస్.నెం. 730/1లో య.1.20 1/2 సెంట్లు ఆర్.యస్.నెం. 747/2లో య.0.50 సెంట్లు వ్యవసాయ భూమి సంక్రమించి నా స్వాధీన అనుభవ హక్కు భుక్తములలో యుండియున్నది. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లను ది. 3-2-2023వ తేదీన పుల్లూరు నుండి ద్విచక్ర వాహనంపై మైలవరం వచ్చుచుండగా దారిలో ఎక్కడో జారిపోయినవి. ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల మాకు ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. ఈ 9866051104 నెంబర్‌ను సంప్రదించగలరు.

ఇట్లు
అప్పిడి వెంకట సత్యన్నారాయణరెడ్డి,
తండ్రి : రంగారెడ్డి,
తేది:4-2-2023 ఇంటి నెం. 2-116, పుల్లూరు,
మైలవరం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

NOTICE
IN THE COURT OF THE XI ADDL. DIST. JUDGE:: TENALI
M.V.O.P.No: 17/ 2019

Between:
Bandaru Lakshmi ... Petitioner
And
Peramsetty Venkatadri & Others
... Respondents

To,
R-1: Peramsetty Venkatadri, S/o.Seshaiah, R/o.Door No: 76-13-86B, JOJI Nagar Road, Vidhyadhara puram, Vijayawada City, Krishna Dist. (Owner of the Lorry bearing No: AP 16 TY 6547)
R-3:SK.Mastan Vali,S/o.Mahaboob, R/o.Ajitsing Nagar Road, Piple Road, Vijayawada City, Krishna Dist. (Driver of the Lorry bearing No: AP 16 TY 6547)

పై నెంబరు O.P లో పిటీషనర్ తనకు యాక్సిడెంట్ లో కలిగిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P లో 1&3వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 17-02-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-02-2023

చుక్కపల్లి రమేష్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

ఏవోఐ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎం.టి.కృష్ణబాబు, విష్ణు, వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, చిత్రంలో ఏవోఐ రీజనల్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి తదితరులు

కేన్సర్ నిర్ధారణ, నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ వ్యాధి బారినపడిన వారిలో ఆత్మస్థైర్యం ఉంటే చికిత్స ద్వారా త్వరగా నివారించవచ్చన్నారు. ఏవోఐ రీజనల్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ వాకథాన్‌లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం హర్షణీయమన్నారు. అత్యున్నత స్థాయి వైద్య నిపుణులు, సాంకేతిక సదుపాయాలతో దక్షిణాసియా ప్రాంతంలో అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ ద్వారా అత్యుత్తమ కేన్సర్ చికిత్సలను అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మనదేశంలో ఈ వ్యాధిగ్రస్తులు ప్రస్తుత సంఖ్యతో పోలిస్తే 12 శాతం వరకు పెరుగొచ్చని బర్డెన్ ఆఫ్ కేన్సర్స్ ఇన్ ఇండియా అధ్యయనం ద్వారా ఐసిఎంఆర్ అంచనా వేసిందన్నారు. మొత్తం కేన్సర్ రోగుల్లో 40 శాతం మంది ఊపిరితిత్తులు, రొమ్ము, నోరు, ఉదరకోశం, కాలేయం, గర్భాశయ ముఖద్వార కేన్సర్లతో బాధపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బాధిత మహిళల్లో దాదాపు 25 శాతం మంది రొమ్ము కేన్సర్‌కు చెందిన ఉన్నట్లు చెప్పారు. ఏవోఐ మంగళగిరి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుబ్బారావు మాట్లాడుతూ ఊబకాయం, స్తబ్దమైన జీవన విధానాలతోపాటు పొగాకు ఉత్పత్తులు, మద్యం సేవించడం కేన్సర్‌కు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు. ఏవోఐ విజయవాడ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కోట మాట్లాడుతూ గుంటూరు, మంగళగిరి, విజయవాడల్లోని అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ వైద్య కేంద్రాల ద్వారా అమెరికాలోని అత్యున్నత కేన్సర్ వైద్య సంస్థలతో సరితూగే ప్రమాణాలతో వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ పేషెంట్ల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు ఉన్నాయన్నారు. గుణదల పడవల రేవు వద్ద నుండి ప్రారంభమైన 5కె వాకథాన్ బిఆర్‌టిఎస్ రోడ్డులో శారదా కళాశాల వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో ఇంకా ఏవోఐ ఆంధ్రా రీజియన్ జనరల్ మేనేజర్ పి.ఫణికుమార్, డిసిపి మేరీ ప్రశాంతి, వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఎం.సుహాసిని, పలువురు వైద్య ప్రముఖులు, విజయవాడ ప్రభుత్వ బిఎస్‌సి నర్సింగ్ కళాశాల పిఒ కె.పద్మావతి, ఎపిఒ వై.వరలక్ష్మి, కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. "కేన్సర్ వద్దు...నివారణే ముద్దు" అంటూ నినదించారు.

5కె వాకథాన్‌లో ప్రభుత్వ బిఎస్‌సి నర్సింగ్ కళాశాల పిఒ కె.పద్మావతి, ఎపిఒ వై.వరలక్ష్మి, కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు

మొదటి అదనపు జిల్లా జడ్జి వారి న్యాయస్థానము, గుంటూరు, గుంటూరు జిల్లా
ఐ.ఎ.నెం.903/2022 ఇన్ ఎ.ఎస్.నెం.355/2017.

బిట్వీన్
నిమ్మగడ్డ రామప్రసాద్. ..పిటీషనర్/6వ రెస్పాండెంట్.
మరియు
నిమ్మగడ్డ విజయలక్ష్మి మరియు 23 మంది ఇతరులు... రెస్పాండెంట్స్/అప్పెల్లెంట్/ రెస్పాండెంట్స్ 1 టు 5, 7 టు 24.
నోటీసు టూ
రెస్పాండెంట్ నెం. 16 : శ్రీమతి అక్కినేని విజయలక్ష్మి, భర్త: అక్కినేని బాలగంగాధర తిలక్, హిందువు, స్త్రీ, వయస్సు 61 సం.లు.
రెస్పాండెంట్ నెం.17 : శ్రీమతి గొట్టిపాటి కామాక్షి, భర్త: శ్రీ బ్రహ్మయ్య, హిందువు, స్త్రీ, వయస్సు 59 సం.లు.
రెస్పాండెంట్ నెం.19 : శ్రీమతి మాగులూరి అన్నపూర్ణ, భర్త : లక్ష్మీనారాయణ, హిందువు, స్త్రీ, వయస్సు 55 సం.లు.
రెస్పాండెంట్ నెం. 20 : శ్రీమతి సోమవరపు అనుపమ, భర్త సోమవరపు పరిపూర్ణ ప్రసాద్, హిందువు, స్త్రీ, వయస్సు 53 సం.లు.
పై రెస్పాటెంట్స్ నెం 16,17,19 మరియు 20 ల
ప్రస్తుత నివాసము:డోరు నెం.60-22-4/5, పి.ఎల్.పి.రాజు వీధి, పిన్నమనేని పోలీక్లినిక్ వెనుక, విజయవాడ-520010.

పిటీషనర్/6వ రెస్పాడెంట్ నిమ్మగడ్డ రామప్రసాద్, పై నెంబరు పిటీషన్‌లోని సంస్థ రాధాకృష్ణ సర్వీస్‌స్టేషన్ నెం.1 తాడేపల్లి, గుంటూరుజిల్లా, మరియు రాధాకృష్ణ సర్వీస్ స్టేషన్ నెం.2 సత్యనారాయణపురం, యన్.టి.ఆర్.జిల్లా మేనేజ్ చేస్తూ పార్టనర్ నిమ్మగడ్డ బాబు రాజేంద్రప్రసాద్ మరణించినందువల్ల, సదరు సంస్థ వ్యాపార కార్యకలాపములు మేనేజ్‌మెంట్ చేయుటకు సదరు స్టేషన్ నెం.1 (HPC పెట్రోలు బంకు) మరియు స్టేషన్ నెం.2 (HPC పెట్రోలు బంకు) ఆవరణలను స్వాధీనపరుచుకొనుటకు లోనికి తనను అనుమతించ వలసినదిగా వేసిన పిటీషన్‌పై కోర్టు వారిద్వారా మేము పంపియున్న నోటీసులు మీరు ఉద్దేశపూర్వకంగా అందుకోనందు వల్ల పై కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రిక ప్రకటన ద్వారా పై రెస్పాంటెంట్స్ అందరికి తెలియచేయునది ఏమనగా, పై పిటీషన్ విచారణ నిమిత్తం 1A. నెం.903/2022 ఇన్ ఎ.ఎస్.నెం. 355/2017 పైకోర్టు వారు 20-2-2023 తేది వాయిదా వేసినారు. మీరు 20-2-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడర్ల ద్వారా పై కోర్టులో హాజరు అయి, పై పిటీషన్‌పై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల వ్రాతపూర్వకంగా మీ వాదనలను ఆ రోజు కోర్టులో దాఖలు చేసుకొనగలరు.

ది. 20-2-2023 తేదీన మీరు హాజరు కాని యెడల పైకోర్టు వారు పై పిటీషన్ పై విచారణ చేసి తగు ఉత్తర్వులు మీ పరోక్షంలో జారీ చేయగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

తేది : 01-02-2023 ఎన్.వి.రమణ, అడ్వకేట్, ఏలూరు-534002

అక్కసుతోనే యువగళం యాత్రకు ఆటంకాలు : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వివేకానంద రెడ్డి హత్యకు పాత్రధారి అవినాష్ రెడ్డి,సూత్రధారి జగన్మోహన్ రెడ్డి అని మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. శనివారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివేకానంద రెడ్డి మృతి చెందిన వెంటనే జగన్మోహన్‌రెడ్డి, భారతిరెడ్డికి ముందుగా ఫోన్ చేసింది నవీన్ అని దీనిలో అవినాష్ రెడ్డి పాత్ర ఉందన్నారు. ఈ విషయం సిబిఐ విచారణలో తేట తెల్లంమవుతోందన్నారు. సునీత రెడ్డి అప్రమత్తం కాకపోతే వివేకానంద రెడ్డి హత్య కేసును జగన్మోహన్ రెడ్డి సమాధి చేసేవారన్నారు. **గుడివాడ :** స్థానిక 30వ వార్డులోని ధనియలపేటలోని వాసమాంబ రైసుమిల్లు వద్ద నుండి శనివారం మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, నల్లగట్ల స్వామిదాసులు టిడిపి నాయకులతో కలిసి ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ, పండ్రాజు సాంబయ్య, పోలాసి ఉమా, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాసరావు, షేక్ జానీషరీఫ్, దేవరపల్లి కోటి, నాగరాజు, రామదేణు వేణు, ఆదినారాయణ పాల్గొన్నారు.

కొల్లు రవీంద్ర

టిడిపి నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడంతో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో తెలుగు మహిళలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, టిడిపి పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, తెలుగు మహిళ అధక్ష కార్యదర్శులు యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ, పండ్రాజు సాంబయ్య, అసిలేటి నిర్మల, మదాల సునీత, కొల్లి రమ్యశ్రీ, పోలాసి ఉమా, అసిలేటి నిర్మల, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాసరావు, షేక్ జానీ షరీఫ్, దేవరపల్లి కోటి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఆటంకాలు సృష్టిస్తున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, ఘంటసాల రాజమోహనరావు, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, గరికపాటి హరి, కొల్లూరి ఇమ్మానియేల్ ఖండించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు వారు మాట్లాడారు. **పమిడిముక్కల :** లోకేష్‌కు ప్రజల నుంచి ఆదరణ పెరుగుతున్నందున అక్కసుతోనే అడ్డుకునేందుకు సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార రాజు విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రామంలో 'ఇదేం ఖర్మమన రాష్ట్రానికి' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, గురజాడ గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకర్రావు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, యలమంచిలి శ్రీధర్, లక్ష్మీనారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ పట్టణంలో

పమిడిముక్కల మండలంలో

అవనిగడ్డలో

వైసిపి జిల్లా కార్యాలయ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక జిల్లా కోర్టు సెంటర్లో వైసీపీ జిల్లా కార్యాలయానికి కేటాయించిన స్థలంలో శనివారం కాంట్రాక్టర్ శంకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రతినిధులు, కనీసం వైసీపీ శ్రేణులు లేకుండానే కాంట్రాక్టర్ శంకుస్థాపన చేయటం ఏమిటని పలువురు ప్రశ్నించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు, బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అనుమతితోనే శంకుస్థాపన చేశామని కాంట్రాక్టర్ చెపుతున్నా వైసీపీ నాయకులు ఎవ్వరూ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వైసీపీ కార్యాలయానికి ఇటీవలే స్థానిక జిల్లా కోర్టు సెంటరులో ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం కేటాయించిన విషయం విధితమే. అయితే వైసీపీ జిల్లా కార్యాలయానికి కోట్లు విలువ చేసే స్థలం కేటాయింపును ఇప్పటికే టీడీపీ నేతలు వ్యతిరేకిస్తున్నారు.

రికార్డులు సక్రమంగా ఉండాలి

కృష్ణాజిల్లా వైద్య సమన్వయ అధికారి ఇందిరాదేవి

కంకిపాడు : రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటానని కృష్ణాజిల్లా వైద్య సమన్వయ అధికారి ఎస్.ఇందిరాదేవి అధికారులను ఆదేశించారు. శనివారం కంకిపాడు గ్రామదర్శిని కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామపంచాయతీ రికార్డులను, అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాల సదుపాయాలను, పబ్లిక్ వాటర్ సప్లై, శానిటేషన్ నిర్వహణ, జగనన్న హౌసింగ్ లే-అవుట్ పనులు తదితర అంశాలను సిబ్బంది సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి రమణ, ఉప సర్పంచ్ ఆర్.చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి ఓ.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఇందిర

గుడ్లవల్లేరు పాలిటెక్నికల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రాష్ట్రస్థాయి అంతర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో గుడ్లవలేరు పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ జివివి సత్యనారాయణ తెలిపారు. ఈనెల 1,2,3 తేదీల్లో రాష్ట్రస్థాయి అంతర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ వేదికగా పోటీలను నిర్వహించారు. బాలికల గేమ్స్ వాలీబాల్ విభాగంలో విన్నర్స్‌గాను, బాలికల టేబుల్ టెన్నిస్ విభాగంలో విన్నర్స్‌గాను, బాలుర స్పోర్ట్స్ 4×400 రిలే విభాగంలో మొదటి స్థానం, బాలుర గేమ్స్ బాల్ బెన్ టెన్ విభాగంలో రన్నర్స్ గాను, బాలుర స్పోర్ట్స్ 200 మీటర్లు, 400 మీటర్ల విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ బహుమతులను బోర్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు, శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావులను పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు, చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో సెక్రటరీ వల్లూరుపల్లి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ జివివి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంటార్ వి.రామాంజనేయులు అభినందనలు తెలిపారు.

క్రీడాకారులతో కళాశాల ప్రతినిధులు

'ఆక్వారంగంతో ఆర్థికాభివృద్ధి'

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆహార, ఔషధ, ఉపాధి రంగాల్లో ఆక్వారంగం దూసుకెళ్తోందని నిపుణులు పి.శంకరరావు అన్నారు. సుస్థిర ఆక్వాకల్చర్ నిర్వహణ అనే అంశంపై స్థానిక ఏజీ అం డిఎస్ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల సెమినార్ హాలులో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. అక్వాకల్చర్ జీవనోపాధి కార్యాచరణగా ఉపయోగపడు తుందని, ప్రపంచంలో ఆక్వారంగా వేగంగా అభివద్ధి చెందుతున్నారు. రీజినల్ రీసెర్చ్ సెంటర్ ఐసీఏ సీనియర్ సైంటిస్ట్ రమేష్‌రాథోడ్ ఆక్వా రంగం అభివృద్ధిపై వివరించారు. సుస్థిర ఆక్వారంగ నిర్వహణపై బి.అప్పలనాయుడు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కన్వీనర్ టి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

'పెరిగిన పన్నులతో రవాణా రంగం కుదేలు'

మాట్లాడుతున్న పోలినాయుడు

ప్రజాశక్తి - గుడివాడ

రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ట్యాక్సులతో రవాణారంగం కుదేలవుతోందని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పోలినాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో లారీ ట్రాన్స్‌పోర్ట్, లారీ డ్రైవర్స్, ఆటోమొబైల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకూ రోడ్డు టాక్స్‌లు పెంపు చేస్తూ, ఇన్సూరెన్స్, పెట్రోల్ డీజిల్ ధరల పెంపులతో రవాణా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుదేలు చేస్తున్నాయన్నారు. సరుకు దేశం నలుమూలలా రవాణా చేయడానికి ప్రధానంగా డ్రైవర్లు 24 గంటలు విశ్రాంతి లేకుండా కష్టపడుతున్నారన్నారు. రవాణా రంగంలోని డ్రైవర్లు, క్లీనర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్లు, క్లీనర్లకు రూ.10 లక్షలు భీమా పరిహారంగా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఆటోనగర్లలో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు గుడివాడ ఆటోనగర్ 5వ రోడ్డులోని అడుసుమిల్లి శ్రీనివాస్ సైట్‌లో ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, లారీ ట్రాన్స్ పోర్ట్, ఓనర్స్ అసోసియేషన్, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్, లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకి ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా ఆటోమొబైల్ అండ్ ఇండస్ట్రియల్ అధ్యక్షులు బొంతు వెంకటేశ్వరరావు, డ్రైవర్స్ అండ్ క్లీనర్ హక్కుల సాధన సమితి గుడివాడ పట్టణ అధ్యక్షుడు ఎం శివాజీ, నాయకులు రవికుమార్, మస్తాన్, మహేష్ బాబు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో పేర్లి దాసు పత్ర సమర్పణ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రాచీన విశిష్ట భాషా కేంద్రం (నెల్లూరు), భారతీయ భాషా సంస్థ (మైసూరు), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (రాజమహేంద్రవరం) వారు సంయుక్తంగా నిర్వహించిన మూడు రోజుల జాతీయ సదస్సులో కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు పేర్లి దాసు పత్ర సమర్పణ చేశారు. 'చాటు పద్యాల్లో సామాజిక అంశాలు' అనే అంశంపై ఆయన పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సుకు రాష్ట్రప్రభుత్వ గుర్రం జాషువా అవార్డు గ్రహీత, విశ్రాంత ఆచార్యులు గుమ్మా సాంబశివరావు అధ్యక్షత వహించారు. ప్రాచీన విశిష్ట భాషా కేంద్రం (నెల్లూరు) సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తెలుగు విభాగాధిపతి డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ఆచార్య వెలమల సిమ్మన్న తదితరులు పేర్లి దాసుకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

పేర్లి దాసుకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న సంపత్‌కుమార్, గుమ్మా, సిమ్మన్న

20 ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్ష : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కంచికచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం పేరుతో 10 తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం సోమేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్ష వాల్ పోస్టర్లు ను హెచ్ ఎం శ్రీనివాస్ ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈ మోడల్ పరీక్ష కు హాజరుకావచ్చన్నారు. మోడల్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 25 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు ఎలా ఉంటాయో ఇప్పటి నుంచే ఆలోచించి గందరగోళం పడే విద్యార్థుల్లో మనోధైర్యం కల్పించేందుకు ఈ మోడల్ పరీక్ష దోహదపడుతుందన్నారు. ప్రముఖ విద్యావేత్త, పీడీఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పర్యవేక్షణలో యస్‌యఫ్ఐ, యూటీఎఫ్ జిల్లా కమిటీ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పుల్లారావు, యస్ యఫ్ ఐ నాయకులు గోపి, బాషా జాహిదా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి మోడల్ పరీక్షా వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగనన్న విద్యా దీవెన విద్యార్థులకు వరం

- రాష్ట్ర కాపు సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

ప్రజాశక్తి-విజయవాడ : 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఇది విద్యార్థులకు వరమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమం, అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు అన్నారు. తాడేపల్లి లోని కాపు కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశంలో అడపా శేషు మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా పథకం కింద టాప్ 200 యూనివర్సిటీలలో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించామని, మొదటి విడతగా టాప్ 200 విదేశీ యూనివర్సిటీలలో 213 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారని వారిలో 45 మంది కాపు విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులకు అయ్యే ఖర్చుకు ప్రభుత్వం భరిస్తుందని అయన అన్నారు. పేరెన్నిక గన్న 1 నుండి 100 యూనివర్సిటీలలో సీటు వచ్చిన విద్యార్థులకు 100 శాతం ఫీజును ప్రభుత్వమే భరిస్తుందని, 101 నుండి 200 వరకూ యూనివర్సిటీలలో సీట్ వచ్చిన వారికీ 50 శాతం ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని అయన అన్నారు.

నాడు-నేడు పనులు నాణ్యతతో ఉండాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : నాడు-నేడు కింద చేపట్టే నిర్మాణాలు నాణ్యతతో కూడికుని ఉండాలని సమ గ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ జి మహేష్‌రావు అన్నారు. నాడు నేడు ఫేజ్2 లో భాగంగా జరుగుతున్న నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు. గుంటుపల్లి గ్రామంలోని ఎమ్‌పిపిఎస్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ క్యాంపస్‌లో చెత్త చెదారంను రాళ్ళురప్పలను తొలగించి స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీని సందర్శించారు. మోను ప్రకారంగా ఆహారం పిల్లలకు అందించడం లేదని మోను ప్రకారం అందించాలని తెలిపారు. పిల్లల హాజరు సక్రమంగా లేదని సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టి కో ఆర్డినేటర్ ఎల్ వెంకటేశ్వరరావు ఎమ్ఈవో సిహెచ్ పుష్పలత ఏపియమ్ శోభన్‌బాబు స్కూల్ హెచ్‌యమ్ పాల్గొన్నారు.

పౌల్ట్రీ రంగ ప్రముఖులు ప్రదీప్‌కు గ్లోబల్ బిజినెస్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పౌల్ట్రీ రంగంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ సేవలను అంది స్తున్న ఇంటి ప్రదీప్‌కు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం అవార్డును అందుకున్నారు. శనివారం సాయంత్రం నగరంలోని హెూటల్ నోవాటెల్‌లో జరిగిని బిజినెస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రదీప్ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ అవార్డును అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, తనపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. అవార్డు అందచేసిన గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నాటు కోళ్ల వ్యాపారంలో సుమారు 50 కిపైగా కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ ఏడాదికి రెండు కోట్లకుపైగా టర్నోవర్ చేస్తున్నట్లు తెలిపారు. నున్న గ్రామంలో సుమారు సుమారు 10 ఎకరాల్లో ఆరు సంవత్సరాల నుండి నాటు కోళ్ల వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. పౌల్ట్రీ రంగంకు సంబంధించి ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తితో మరింత మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

రాత పరీక్షల్లో 'రాకేష్' స్కూల్ విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిట్టినగర్ కెఎల్ రావు నగర్‌లో గల రాకేష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఎం.డి వజీహ తరున్నుమ్ స్కూల్ లెవెల్ ఆబ్జెక్టివ్ టైప్ వ్రిటన్ (రాత) టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి ప్రథమంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినికి అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.వి. రావు మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ నెలలో ఐటిసి కంపెనీవారి క్లాస్‌మెట్ నిర్వహించిన స్కూల్ లెవెల్ ఆబ్జెక్టివ్ టైప్ వ్రిటన్ టెస్టులో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.డి. వజీహ తరున్నుమ్ విద్యార్థిని తన సత్తా చాటుకుని ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. అంతేగాక 2023 జనవరి 31న సిటీ లెవెల్‌లో చిట్టినగర్ మిల్క్ ప్రాజెక్ట్ వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో కూడా పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ పాఠశాలల నుండి 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఐదు రౌండ్లు పోటీలు నిర్వహించారు. మొదటి రౌండ్ వ్రాత పరీక్ష, రెండవ రౌండ్ ఫిజికల్ టెస్ట్, మూడవ రౌండ్ గ్రూఫ్ డిస్కర్షన్, నాల్గవ రౌండ్ జనరల్ నాలెడ్జ్, ఐదవ రౌండ్ జడ్జిలు అడిగిన ప్రశ్నిలకు సమయ స్ఫూర్తిగా మౌఖిక పరీక్షలో సమాధానాలు ఇవ్వటం ద్వారా తమ పాఠశాల విద్యార్థిని వజీహ జాతీయ పోటీలకు కూడా ఎంపికైందని ఎన్.వి. రావు తెలిపారు. ఈ పోటీ పరీక్షలు పూర్తిగా ఆంగ్ల మాద్యంలోనే నిర్వహించగా తమ విద్యార్థినీ వజీహ చక్కటి ప్రతిభను ప్రదర్శించిన నేపథ్యంలో రూ. 10 వేలు నగదు బహుమతిని, సర్టిఫికెట్, మెమొంటో అందుకోవటం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు రమేష్, కల్పన, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలో వేంచేసి శ్రీ సుఖశామలాంబా సమేత రామలింగేశ్వర స్వామి వారి మహా కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి. ఆలయ ఈవో దూళిపాళ్ళ సుబ్రమణ్యం, దేవస్థానం అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో మాఘ శుద్ధ చతుర్దశి లింగోద్భవ సమయంలో ఆలయ ప్రాంగణంలోని పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై దేవస్థానం స్థానాచార్యులు ముదిగొండ శశాంక్మోళి, దేవస్థానం పురోహితులు సన్నిధాన కిషోర్ శర్మ, వేద పండితులు దుర్భాకుల కామేశ్వర ఘన పాటి, దేవస్థానం ప్రధాన అర్చకులు దండిభట్ల బాలకష్ణ శాస్త్రి, దేవస్థానం అర్చకులు వైయస్సార్ కే ప్రసాద్ శర్మ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో శైవ సాంప్రదాయ పద్ధతిలో ఆదిదంపతుల దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మేళ తాళాలు మంగళవాద్యా నడుమ పట్టణ పురవీధుల్లో చిన్న రథంపై స్వామివారి నగర ఉత్సవం జరిగింది,

ఏకపక్ష వైఖరితో చర్చకు పాతర

విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాల్లో అధికార వైసిపి ఏకపక్ష వైఖరి అవిలంభిస్తోంది. ప్రజా సమస్యలపై చర్చకు పాతర వేస్తోంది. అజెండాలోని అంశాలపై కనీసంగా చర్చించకుండా నిమిషాల వ్యవధిలో చాపచుట్టినట్లుగా ముగించేస్తోంది. గతంలో కౌన్సిల్‌కు ఉన్న వైభవాన్ని మసకబారేలా చేస్తోంది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన గత నెల 31న జరిగిన కౌన్సిల్ సమావేశం తీరును పరిశీలిస్తే...ఇదే స్పష్టమవుతోంది. విపక్షాల గొంతు నొక్కి ఏకపక్షంగా, అత్యంత నిరంకుశంగా కౌన్సిల్ నిర్వహించింది. కౌన్సిల్ జరిగిన తీరును చూసి ప్రజాస్వామిక వాదులు, నగర ప్రముఖులు, మేధావులు, రాజకీయపక్షాలు ప్రతి ఒక్కరూ ముక్కుమీద వేలు వేసుకోకతప్పదు. అజెండాపై కాకుండా అత్యవసర అంశాల (88కె) పేరుతో ప్రాధాన్యత లేని అంశాలను కౌన్సిల్‌లో పెట్టడం, సభ్యులడిగిన ప్రశ్నలకు అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడం చూస్తే అసలు పాలకపక్ష సభ్యులు కౌన్సిల్‌ను గౌరవిస్తున్నారా !! అన్న సందేహం కలగకమానదు. వేలాది సామాజిక పింఛన్లు తొలగింపునకు కనీసం కారణం కూడా చెప్పలేని స్థితిలో పాలకపక్షం ఉంది. సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు కనుసైగలతోనే విపక్ష సభ్యులను మార్షల్స్ సాయంతో బయటకు గెంటేయించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. కౌన్సిల్ నిర్వహణలో మేయర్ తన అధికారాలను నిష్పాక్షికంగా వ్యవహరించడంలేదన్న విమర్శలు కూడా లేకపోలేదు. ప్రజాసమస్యలకు పాతర వేస్తూ అధికార పక్షం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా మేయర్ మిన్నకుండిపోవడం విపక్ష సభ్యులనేగాక స్వపక్ష సభ్యులను కూడా విస్మయానికి గురిచేస్తోంది. విజయవాడలో 4 వేల మందికి నోటీసులిచ్చిన అధికారులు వీరిలో 2 వేల మందికి సామాజిక పింఛన్లు తొలగించారని, వీటిని పునరుద్ధరించే రీతిలో కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాలని సిపిఎం, టిడిపి సభ్యులు అరగంటకు పైగా కౌన్సిల్‌లో చేసిన డిమాండ్ అరణ్యరోదనగానే మిగిలిపోయింది. అజెండాలోని 150 అంశాలపై ఎటువంటి చర్చా జరగలేదు. అంతేగాక అవినీతికి కేంద్రంగా మారిన ఐజిఎంసి స్టేడియం సమీపంలోని ఫుడ్ కోర్టు అంశంపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు వేసిన ప్రశ్నకు అధికార వైసిపి సీనియర్ సభ్యులు బొల్లా విజయ్‌కుమార్ మద్దతు ఇవ్వడం కౌన్సిల్‌లో ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఫుడ్‌కోర్టు షాపుల కేటాయింపులో కోట్లాది రూపాయల మేర అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఎంతో మహిళలు, యువతులు కూడా వచ్చే ఫుడ్‌కోర్టు వద్ద అనధికారికంగా బహిరంగంగానే మద్యం కూడా విక్రయిస్తున్నారని వైసిపి సభ్యుడు విజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. కౌన్సిల్ ముగిసి ఐదురోజులవుతున్నా నేటికీ అధికారపక్షంలో ఏ ఒక్కరూ ఈ విషయాన్ని ఖండించకపోవడం గమనార్హం. ఎంతో ప్రాధాన్యత కలిగిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్‌కు సంబంధించిన వందల కోట్ల నిధులు, 14వ, 15వ ఆర్థిక సంఘాల నిధులు, సిఎం ప్రత్యేక నిధులు, ఎస్‌సి, ఎస్‌టి నిధుల తదితరాలకు సంబంధించి విజయవాడ నగర పాలక సంస్థకు రావాల్సిన ఐదారు వందల కోట్లను రాబట్టడంలో అధికార వైసిపి ఘోరంగా విఫలమైన నేపథ్యంలో నగరంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. నగరంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఆస్తి పన్ను, చెత్త పన్ను, నీటి మీటర్ల ఏర్పాటు, పార్కుల ఫీజు, డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్‌ఫీజు, క్రీడా ఫీజుల పెంపుదల తదితర రూపాల్లో నగర ప్రజలపై విపరీతంగా భారాలు మోపుతున్నారు. వీటిపై నగర ప్రజలు గగ్గోలు పెడుతున్నా కౌన్సిల్‌లో కనీసం చర్చకు అవకాశం ఇవ్వకపోవడం అధికారపక్ష ఏకపక్ష వైఖరికి నిదర్శనంగా నిలుస్తోంది.

- విహెచ్.రాజు

7 వీక్షణం

అధికారపక్ష ఏకపక్ష వైఖరిపై కౌన్సిల్ వెలుపల బైఠాయించి నిరసన తెలుపుతున్న విపక్ష సభ్యులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.